విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   బుధవారం 2 ఏప్రిల్ 2025   పేజీలు : 7 వెల : 2.00


## మోడీ రిటైర్మెంట్ వార్తల వేళ ప్రధాని పదవిపై మనసులో మాట బయటపెట్టిన సీఎం యోగి




ప్రధాని మోడీ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని,ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్‌ఎస్‌ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గాల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్‌ఎస్‌ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు.అలాగే బీజేపీ హై కమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు.కాగా, ప్రధాని మోడీ పీఎం హెూదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళులర్పించారు. ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత %ూూ% చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.ఈ క్రమంలో ప్రధాని మోడీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయ పర్యటనపై ఉద్ధవ్ ఠాక్రే శివసేన వర్గం కీలక నేత, ఎంపీ సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. "బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగ ప్రకారం 75 ఏళ్లకు పదవి విరమణ చేయాలి. ఈ సెప్టెంబర్లో ప్రధాని మోడీకి 75 ఏండ్లు పూర్తి అవుతాయి. ఈ క్రమంలోనే సెప్టెంబర్లో ప్రధాని పదవి నుంచి తప్పుకోవడం గురించి చర్చించేందుకే ప్రధాని మోడీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లి ఉండొచ్చని.. త్వరలోనే మోడీ వారసుడిని ఆర్‌ఎస్‌ఎస్ ఎంపిక చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి" అని సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకం
## దరఖాస్తుల గడువు పొడిగింపు




తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తు గడువును పొడిగించింది.గతంలో ఏప్రిల్ 5వ తేదీ వరకు ఉన్న గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు కలెక్టర్లు పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను మూడు కేటగిరీలుగా విభజించింది. కేటగిరీ-1 కింద రూ. 1 లక్ష, కేటగిరీ-2 కింద రూ. 2 లక్షలు, కేటగిరీ-3 కింద రూ. 3 లక్షల రుణాలను అందజేయనుండగా, వరుసగా 80 శాతం, 70 శాతం, 60 శాతం రాయితీ లభిస్తుంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## లైంగిక దాడి ఘటనలపై మంత్రి సీతక్క సీరియస్




తెలంగాణలో జరుగుతున్న లైంగిక దాడుల ఘటనలపై మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. నాగర్ కర్నూలు జిల్లా ఉర్కొండ, హైదరాబాద్ లో జర్మనీ యువతిపై లైంగిక దాడి ఘటనలపై సీతక్క ఆరాదీశారు.పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తీసుకున్నారు సీతక్క.ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క లైంగిక దాడి ఘటనలను ఉపేక్షించేది లేదన్నారు. బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులను గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేశామని చెప్పారు. లైంగిక దాడి ఘటనకు మత్తుపదార్థాలు కారణమని భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాల కట్టడి కోసం పనిచేస్తున్నామని తెలిపారు సీతక్క.నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండపేటలోని అంజన్న ఆలయం దగ్గర మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన ఓ యువతి కాలకృత్యాల కోసం ఆలయ సమీపంలోని గుట్ట ప్రాంతం వైపుకు వెళ్లగా.. యువతిని బలవంతంగా ఎత్తుకెళ్లి గ్యాంగ్ రేప్ చేశారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.హైదరాబాద్ పహాడీషరీఫ్ ప్రాంతంలో లిఫ్ట్ ఇస్తామని జర్మనీ యువతిని తీసుకెళ్లి నిర్మానుష్య ఏరియాలో గ్యాంగ్ రేప్ చేశారు కొందరు దుండగులు. వారి నుంచి తప్పించుకున్న జర్మనీ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## సన్న బియ్యం పథకం పేద ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలుస్తుంది..

**యాదాద్రి భువనగిరి జిల్లా ,ఏప్రిల్ 01 (మన వార్త జిల్లా ప్రతినిధి)** సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రోడ్లు , భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద , ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకు వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని , తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని , ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని , అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు , ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని , ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని , ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని , పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని , పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని , అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు. అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్ ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి , ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి , మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత , డిఎం సివిల్ సప్లై హరికృష్ణ , సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



-నాయనానందకరంగా స్వామివారి తిరువీధి ఉత్సవం...

**యాదాద్రి భువనగిరి జిల్లా ,ఏప్రిల్ 01 (మన వార్త జిల్లా ప్రతినిధి)**యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో మంగళవారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు మేళతాళతో సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే స్వామి వారి కళ్యాణమండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు జగదేక సార్వభౌముడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి



**-పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన..**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్. ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు.ని ఎస్పీ. ఘనంగా సత్కరించడం జరిగింది.పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు గారి సేవలు మరువలేనివని అన్నారు.అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ ని మరియు అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వజ్జ రామయ్య.ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ.కి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి



**-పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన..**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1 (మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్. ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ముందుగా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్సై పనిచేస్తూ ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సూరిశెట్టి శ్రీనివాసరావు.ని ఎస్పీ. ఘనంగా సత్కరించడం జరిగింది.పోలీస్ శాఖలో నిత్యం విధుల నిర్వహణలో ఉండే అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా వాటిని పరిష్కరించే విధంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన శ్రీనివాసరావు గారి సేవలు మరువలేనివని అన్నారు.అనంతరం అశ్వరావుపేటలో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన రెహమాన్ ని మరియు అనారోగ్య సమస్యలతో వాలంటరీ రిటైర్మెంట్ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వజ్జ రామయ్య.ని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ. మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని ఈ రోజు పదవీ విరమణ పొందిన అధికారులు ఎస్పీ.కి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


# 6 గ్యారెంటీ ల ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 1( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం 420 వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ఇచ్చిన వాగ్దాన నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల అసహ్యించుకుంటున్నారని తెలిపిన మాజీ మంత్రి వనమా.హెచ్ సి యు భూములను అక్రమంగా అర్ధరాత్రి పూట బుల్డోజర్లతో ఖాళీ చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండించిన : మాజీ మంత్రి వనమా.హెచ్ సి యు యూనివర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులను, మహిళా విద్యార్థులని చూడకుండా బట్టలు చిరిగేలా కొట్టిన పోలీసుల వైఖరిని ఖండించిన మాజీ మంత్రి వనమా.మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని తెలిపిన : మాజీ మంత్రి వనమా.తెలంగాణలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి రాక్షస పాలన చేస్తున్నారని అని కాంగ్రెస్ ప్రభుత్వం పై దుయ్యబట్టిన : మాజీ మంత్రి వనమా.కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిరసనగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ వనమా వెంకటేశ్వరరావు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మందర్ బండారి, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ సర్పంచ్ ఆంగోత్ మోతి, సాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు బత్తుల మధు చంద్ బిఆర్ఎస్ నాయకులు వీరన్న సత్యనారాయణ (సంపు), నాగబాబు, రాజేంద్రప్రసాద్, జానీ, తాండ్ర శీను, కరాటే శీను,

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం..



**-అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు...**

**-మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ , ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించిన మంత్రి,రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు, 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం..



**-ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాల యాల్లో అందుబాటులో దరఖాస్తు ఫారాలు..**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆయా శాఖల అధికారులకు శిక్షణ..**

**వేములవాడ , ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):**

జిల్లాలోని అర్హులైన వారి నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శి)లకు చెందిన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు రాజీవ్ యువ వికాసంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, బ్యాంకర్లతో మంగళవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో దాదాపు రూ.పదివేల కోట్లతో పథకానికి రూపకల్పన చేసిందని వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ తమ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని వాటి కావాల్సిన పత్రాలు జత చేసి అందజేయాలని సూచించారు. తహసీల్దార్లు కులం, ఆదాయం సర్టిఫికెట్ల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని తెలిపారు. గడువులోగా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి మండల్ లెవెల్ కమిటీకి పంపిస్తారని వివరించారు. ఆ కమిటీ పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత జిల్లా కమిటీకి పంపిస్తారని వెల్లడించారు. అనంతరం అర్హులు ఎంపిక చేసుకున్న రుణాలకు సంబంధించిన శిక్షణను అందజేస్తారని తెలిపారు.అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవో కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాలని స్పష్టం చేశారు.

# బీ ఎస్ పీ పార్టీ అధికారంలోకి వస్తేనే వరద బాధితుల సమస్య పరిష్కారం అవుతుంది



**-బీ ఎస్ పీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శివకుమార్..**

**భద్రాద్రి కొత్తరం జిల్లా ఏప్రిల్1 (మన వార్తా ప్రతినిధి)**

చర్ల మండల కేంద్రంలో ఉన్న బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన మంగళవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ హాజరై మాట్లాడుతూ చర్ల మండలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న వరద బాధితులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఆ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని వీడాలని బహుజన సమాజ్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం చేయలేక పోవడం, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీసం ఒక్కసారి కూడా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు వరద బాధితుల సమస్యని తెలుసుకోవడం కాని, పరిష్కరించడానికి గాని ఏ మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి వరద బాధితుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ మోసకారి రాజకీయాలను ఓటు ద్వారా ఓడించాలని పిలుపునిచ్చారు. వరద బాధితుల సమస్య పరిష్కారం కావాలంటే బహుజనులు బీసీ, ఎస్ సీ, ఎస్ టీ, మత మైనారిటీల అభివృద్ధి కోరుకునేటువంటి బిఎస్పి ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు బీఎస్పీ పార్టీకీ అధికారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ చర్ల మండలం ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా సాంబయ్య, చర్ల మండల కోశాధికారి పంబి కుమారి తదితరులు పాల్గొన్నారు.


# బీ ఎస్ పీ పార్టీ అధికారంలోకి వస్తేనే వరద బాధితుల సమస్య పరిష్కారం అవుతుంది

**-బీ ఎస్ పీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శివకుమార్...**

**భద్రాద్రి కొత్తరం జిల్లా ఏప్రిల్1 (మన వార్తా ప్రతినిధి)**

చర్ల మండల కేంద్రంలో ఉన్న బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన మంగళవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ హాజరై మాట్లాడుతూ చర్ల మండలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న వరద బాధితులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. ఆ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని వీడాలని బహుజన సమాజ్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం చేయలేక పోవడం, ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కనీసం ఒక్కసారి కూడా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు వరద బాధితుల సమస్యని తెలుసుకోవడం కాని, పరిష్కరించడానికి గాని ఏ మాత్రం ప్రయత్నం చేయలేదన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి వరద బాధితుల పట్ల పట్టింపు లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ మోసకారి రాజకీయాలను ఓటు ద్వారా ఓడించాలని పిలుపునిచ్చారు. వరద బాధితుల సమస్య పరిష్కారం కావాలంటే బహుజనులు బీసీ, ఎస్ సీ, ఎస్ టీ, మత మైనారిటీల అభివృద్ధి కోరుకునేటువంటి బిఎస్పి ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు బీఎస్పీ పార్టీకీ అధికారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, పార్టీ చర్ల మండలం ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ చర్ల మండల కార్యదర్శి నక్కా సాంబయ్య, చర్ల మండల కోశాధికారి పంబి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్టు



**ఏప్రిల్01బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం (మన వార్త ప్రతినిధి రమేష్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం నిలిపి వేయాలని పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొచ్చు ఈశ్వర్,అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైన విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తాం

అన్నారు.

## రైతుల అభివృద్ధికి సహకార సంఘాల కృషి..



**–కొలనూరు సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు..**

**వేములవాడ , ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** రైతుల అభివృద్ధికి సహకార సంఘాల కృషి చేస్తున్నాయని కొలనూరు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మో హన్ రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో సింగిల్ విండో సర్వ సభ్య సమావేశాన్ని చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశం సంఘం ఆదాయ వ్యయాలను సభ్య లకు రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని అ న్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ ప్రహరీ గోడతో పా టు నూతనంగా సుద్దాలలో ఎరువుల గోదాంలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. సహకార సంఘాలు రైతు ఆర్థిక అభివృద్ధికి ఎంత గానో తోడ్పాటును అందిస్తాయని అన్నారు. రైతులు సకాలంలో రు ణాలను మిత్తి డబ్బులను చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. సంఘం పరిధిలోని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగో లు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేష్, సిఇఒ రాజేశం, డైరెక్టర్లు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూమిని వదులుకునేది లేదన్న బిఆర్ఎస్వీ



**జహీరాబాద్, ఏప్రిల్ 1 (మన వార్తా):** హెచ్ సి యు భూమిని ఎవరు ఆక్రమించినా వదులుకునేది లేదని బిఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ లోని యునివర్సిటీలకు చెందిన భూములను ఆక్రమించి అమ్మే ప్రయత్నం చేస్తుందని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమై ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన వందల ఎకరాల అటవీ ప్రాంత భూమిలో ఉన్న చెట్లను నరికి వేయడానికి బుల్డోజర్ లను తెచ్చి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు అట్టి యూనివర్సిటి భూములతో భూ దందాకు తెర లేపిందని అన్నారు. విద్యాసంస్థల భూములను అమ్మాలని చూస్తే విధ్యార్థులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ వర్సిటీలకు చెందిన భూమినైనా, ఒక్క గజం భూమిని కూడా విడిచి పెట్టే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి పనికి మాలిన చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ జహీరాబాద్ ఇన్చార్జి రాకేష్, నాయకులు ఓంకార్, పరశురాం , ఫయాజ్, మారుతి యాదవ్, రఘుతేజ , అవెస్, అజీమ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లను సందర్శించిన ఎస్పీ



**జహీరాబాద్, ఏప్రిల్ 1 (మన వార్తా):** సంగారెడ్డి ఎస్పీ పారితోష్ పంకజ్ మంగళవారం నాడు జహీరాబాద్ డివిజన్ పోలీసు స్టేషన్లను సందర్శించారు. సాధారణ విధుల్లో భాగంగా జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ శివలింగం తో కలిసి జహీరాబాద్ పట్టణ పోలీసు స్టేషన్ తో పాటు, గ్రామీణ పోలీసు స్టేషన్, కోహిర్ పోలీసు స్టేషన్లను ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా పలు కేసుల వివరాలను, స్థానిక శాంతి భద్రతల విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలీసు స్టేషన్ల ఎస్ఐ లు, కానిస్టేబుళ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం..



**చిన్న శంకరంపేట,,ఏప్రిల్ 1(మన వార్త)** చిన్న శంకరంపేట మండలం గజ్జగట్లపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి దేవాలయ 19 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, హెూమము, స్వామివారి కళ్యాణం, ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో మాజీ సర్పంచ్ మీనా రవీందర్లు పాల్గొని పుస్తె,మట్టెలను బహకరించారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారాయణ పటేల్, దుర్గయ్య పటేల్, లక్ష్మీనారాయణ పటేల్, పెంటయ్య పటేల్, రాములు పటేల్, సురేష్ పటేల్ల సహకారంతో నిర్వహించారు. కళ్యాణోత్సవానికి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఓడి బియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారి భీష్మాచారి మాట్లాడుతూ 2007వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, దేవాలయ నిధుల ద్వారా దేవాలయ అభివృద్ధిని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 19వ వార్షికోత్సవం ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి కళ్యాణం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్వామివారి కృప కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం...

**–టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్...**



**శంకరపట్నం: ఎప్రిల్01 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** పేద ప్రజల ఆకలి గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,పేద ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం అమలు చేసిందని,శంకరపట్నం మాజీ జెడ్పీటీసి,టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తాడికల్ గ్రామంలోని రేషన్ దుకాణంలో తహాసిల్దార్ బత్తుల భాస్కర్ తో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీనీ ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేస్తుందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని స్వాగతించాలని,రేషన్ కార్డు దారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్,ఐ బాలకిషన్,కాంగ్రెస్ నాయకులు కీసరి సంపత్,రాజయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్,వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**గజ్వేల్ ఏప్రిల్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం సీఎం రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వమని గతంలో ఐదు రూపాయల కిలో బియ్యం ఉన్నదాన్ని 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రూపాయలు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎల్లవేళలా పేదల సంక్షేమం గురించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,నాయకులు అజ్గర్, జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, ఈదుగాని శివులు, దయ్యాల యాదగిరి,దప్పు గణేష్, అరుణ్, శ్రావణ్, కిష్ట రెడ్డి, అజ్మాత్ ,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ యూనియన్ లో చేరిన దేవునూరి రవీందర్



**శంకరపట్నం:ఎప్రిల్ 01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం జర్నలిస్ట్ యూనియన్ లో దేవునూరి రవీందర్ ఎప్రిల్ 01 న గౌరవ అధ్యక్షులు గోపు శ్రీనివాస్ రెడ్డి, సలహాదారులు వెంకటస్వామి మండల జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు కోరెం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్,మరియు కమిటీ సభ్యుల సమక్షంలో మంగళవారం చేరారు.వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సహాయ కార్యదర్శి పదవికి రాజీనామా చేసి శంకరపట్నం జర్నలిస్టు సంఘంలోకి చేరారు. జర్నలిస్టుల సంఘం దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ గా దేవునూరి రవీందర్ ను నియమించినట్లు ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కోరెం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.అనంతరం దేవునూరి రవీందర్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సాగర్,నేరెళ్ల సంతోష్,పల్లె స్వరూప,సోషల్ మీడియా కన్వీనర్ కొరిమి సంతోష్ కుమార్,కోశాధికారి అనిల్,సంయుక్త కార్యదర్శి కిరణ్,సభ్యులు దేవునూరి రాకేష్,సురేష్,సుధీర్, గట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం హనుమాన్ జయంతి గోడపత్రిక ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**వేములవాడ ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** వేములవాడ అర్బన్ మండలంలోని శ్రీ హనుమాన్ దేవాలయం అగ్రహారం యందు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర పౌర్ణమి తేదీ 12/04/2025 శనివారం రోజున జరుపబడు శ్రీ హనుమాన్ జయంతి మరియు రథోత్సవ వాల్ పోస్టర్ ను ఆది శ్రీనివాస్ వేములవాడ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నాగారపు శ్రీనివాస్ మరియు ఆలయ వ్యవస్థాపక వంశియ ధర్మకర్త గౌరీశెట్టి మహేందర్ ఆలయ మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు ఆలయ అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సన్నబియ్యాన్ని అందించాలి



**-రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్..**

**హసన్ పర్తి ఏప్రిల్ 01(మనవార్త ప్రతినిధి):** హసన్పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ వంగపహాడ్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రెండవ డివిజన్ కార్పొరేటర్ లవుడ్యా రవి నాయక్ తదినంతరం కార్పొరేటర్ మాట్లాడుతు రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలి, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ఏ సి ఎస్ సి చైర్మన్ మేరుగు రాజేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు రెండేవ డివిజన్. డివిజన్ బిర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని వెంకటేష్ గౌడ్ బిర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు చింతం శ్రీను, సీనియర్ నాయకులు గండు రాజయ్య,రంగారెడ్డి మంద భాస్కర్, దోమ గణేష్, దేవయ్య,ప్రకాష్,వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు మార్తా రవీందర్, దోమ కుమార్, గండు అశోక్, ముల్కలపెల్లి రాజు, సరోజాదేవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీమ్



**-జిల్లాలో విద్యాసంస్థలలో,మహిళలు వని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు...**

**-గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై 02 కేసులు,07 పెట్టి కేసులు నమోదు...**

**-వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 87126 56425 పిర్యాదు చేయండి..**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్..**

**వేములవాడ, ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి )**

జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పొక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది.గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థినిలను , మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 02 కేసులు,07 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

## హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 01(మనవార్త ప్రతినిధి ):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని.ట్రైసిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట్ హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్పెక్టర్లు సతీష్,సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.

## హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి





**-ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి...**

**-సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి..**

**హసన్ పర్తి ఏప్రిల్ 01(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఆపాలని హెచ్ సి యు భూముల వేలంపాటంను విరమించుకోవాలని సీపీఐ ఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సీపీఐ ఎం మండల కమిటీ సమావేశం మంద సుచందర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సీపీఐఎం జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సీపీఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఐ ఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం,పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, భూముల అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించుకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను పార్టీ శ్రేణులను విడిచిపెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్ మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, వేలు సుమన్, రజిత, డి రమేష్,జూకంటి పద్మ,ఎన్. మౌనిక, సమ్మక్క, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల వద్ద నరేంద్రమోడీ ఫోటో పెట్టాలి..




**-కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఇస్తున్నామని ప్రజాపాలన పేరుతో ప్రజలను మెసం చేస్తుంది...**

**-సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం 37.52 వాట భరిస్తుంది...**

**-కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బాలరాం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు స్థానిక సమాద్ చౌరస్తా ప్రభుత్వం చౌక ధరల దుకాణం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాన్ అన్న యోజన పథకం ద్వారా ప్రజలు ఎవరు కూడా పస్తులతో ఉండకూడదనే కరోనా సమయంలో పేదలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేశారని ఇప్పటికి కూడా కొన సాగిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మేమే ఇస్తున్నామని ప్రజాపాలన పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలకు పంచే సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం 37.52 వాటను భరిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన కర్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రత్నపురం శ్రీశైలం , పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి , మంగు నరసింహారావు , కానుకుంట్ల రమేష్ , కట్కమోజు ఉషా కిరణ్ , కొలిచలిమ మల్లికార్జున్ , నాగు , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం




**-పండగ రోజు బిడ్డలని చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రుల కంట నీరు..**


**-జైల్లో మూలాఖత్ కన్నా అద్మానంగా ఇక్కడ పరిస్థితి..**

**-నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ ఒకటి మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్న టీచర్లు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉన్నది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి.

## సింగపూర్లో డీకే అరుణను కలిసిన ప్రవాసా భారతీయులు



**వేములవాడ , ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి నందు రావు ):** భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మూడు రోజుల పర్యటనలో భాగం గా సింగపూర్ వెళ్లారు. సింగపూర్ లో నివసిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు చెందిన ప్రవసా భారతీయులు మంగళవారం డీకే అరుణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ప్రవసా భారతీయులు శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల కు చెందిన భైరి రవి మాట్లాడుతూ, పలు అభివృద్ధి విషయాలపై చర్చించమని, సింగపూర్ ప్రవాసియులు 100 మందికి పైగా కలిశామని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్- జగిత్యాల నాలుగులైన్ల రోడ్డు పూర్తి చేయించాలని కోరినట్లు తెలిపారు. కొండగట్టు మరియు వేములవాడ ఆలయలను మరింత అభివృద్ధి చేయాలని కోరామన్నారు. ఎస్టీఎస్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మా జీ ప్రెజిడెంట్ కోటీరెడ్డి, ఎన్నారైలు భైరి రవి, జితేందర్ రెడ్డి, సమ్మయ్య, విక్రం, విజయ్, మహేష్, శ్రీనివాస్, సురేష్, కిరణ్, ప్రసాద్, భూమేష్, సాయి ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన



**-కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగళ్ళపల్లి తిరుపతి..**

**హసన్ పర్తి ఏప్రిల్01(మనవార్త ప్రతినిధి):** వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హాసనపర్తి మండలం నాగారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సన్న బియ్యం పంపిని చేసారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి పాల్గొని రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిని చేసారు ఈ కార్యక్రమం లో చంటి రెడ్డి నాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌరు జిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నక్క రవి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్ ఖాన్, మరియు నాగారం గ్రామ సీనియర్ నాయకులు బండారి మొగిలి, సందరాజు సంతోష్, మల్లాడి తిరుపతిరెడ్డి,మాదం దేవేందర్, కుముడి కుమార్, శంకర్, శ్రీకాంత్, కరెంటు రాజయ్య ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నేటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ..



**-మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్. నేటి నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ యాదాద్రి భువనగిరి విద్యా విభాగం తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ గతేడాది అక్టోబర్ నుంచి దశల వారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి , 23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని , లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎంజీయూ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వై.ప్రశాంతి , మాజీ ఓఎస్డీ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని కలిసి అధ్యాపకులు తమ గోడు వెలిబుచ్చారు. వేతనాలు ఇవ్వడం లేదు కాబట్టి ఏప్రిల్ 2 నుంచి జరిగే డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ లెక్చరర్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కొడిమల కృష్ణయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు యాకుబ్ బాబా తెలిపారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులను , అధ్యాపకులను ఆదుకోవాలని విన్నవించారు.

# పేద రైతును ఆదుకున్న శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ సభ్యులు..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 01 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో కేశవేని ఎల్లయ్య అనే రైతుకు చెందిన ఎద్దు పొలం పని చేస్తుండగా ఒక్కసారిగా అకస్మాత్తుగా మృత్యువాత పడింది. దీంతో పొలంలో కన్నీరుగా విడిపిస్తున్న రైతు కేశవేణి ఎల్లయ్య ఫోటో సామాజిక మాధ్యమాలలో వచ్చాయి. ఈ హృదయ విదారక సంఘటన చూసిన శ్రీకృష్ణ గోశాల ఇల్లంతకుంట ట్రస్ట్ వారు ఒక్కసారిగా చెలించిపోయి సదరు రైతుకు,ట్రస్ట్ లోని కోడె లాగాను అందించి ఓదార్చారు. తనకు కోడె లాగేను అందించిన ట్రస్ట్ చైర్మన్ అయ్యన్న హరికృష్ణ రెడ్డికి ట్రస్ట్ సభ్యులకు రైతు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ అయ్యన్న హరికృష్ణ రెడ్డి ట్రస్ట్ ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు మాట్లాడుతూ శ్రీ కృష్ణ గోశాల ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేసి పేద రైతులు,విద్యార్థులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కీసరి కనకయ్య,ఉపాధ్యక్షులు నార్ల రామ్ కిషన్,బోనగిరి రాము,నరసయ్య దినేష్,మహేందర్ రెడ్డి,నారెడ్డి కిషోర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలి



**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాయాలు క్రియాశీలక పాత్ర పోషించాయని గుర్తు చేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగులకు ,ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని, కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ అనుకుంటూనే విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి మరో పక్క ఆలోచిస్తున్నాడని,నూతన విద్యనం పాలసి అంటే యూనివర్శిటీ భూములను అమ్మడమా అని ప్రశ్నించారు.విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర సిబ్బంది నియమించకుండా విశ్వవిద్యాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం ముసలి కన్నీరు కారుస్తుందని ఎద్దేవా చేశారు. విద్యార్థులపైన లాటిచార్జ్ చేయడం వారిపై కేసులు నమోదు చేయడం మూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ప్రజల్లో మంచి పేరు రాదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని,మాజీ జెడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ డిమాండ్ చేశారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంబించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్..



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీబినగర్ మండల కేంద్రం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద తెల్ల రేషన్ కార్డులు కలిగిన పేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఉగాది నాడు హుజూర్ నగర్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కలిసి ప్రారంబించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంబించిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు. ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా చేయబడుతున్నాయని..కానీ వాళ్ళు వాటిని తినకుండా కిలో రూ.10 కి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు. రైస్ మిల్లర్లు బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50కి అమ్మి కోట్లు సంపాదిస్తున్నారన్నారు..అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని నిర్ణయించిందన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించడానికి కాంగ్రెస్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ఎల్లప్పుడూ రైతులను వరి పండించకుండా నిరుత్సాహ పరిచేదని..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తోందన్నారు. కాకినాడ షిప్ యార్డ్ నుండి ఫిలిప్పీన్స్ కు తెలంగాణ బియ్యాన్ని బారీ నౌక ద్వార నిన్న సోమవారం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పంపించారని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లోకి తెలంగాణ బియ్యం ఎగుమతి అవడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిబినగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెల్ల రేషన్ కార్డుదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 01 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య ను,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ ను మంగళవారం రోజున ఉదయం ఇంటి వద్ద అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.వివరాల్లోకి వెళితే హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద,యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం,ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని,హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం సీపీఎం,ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్మిస్తుందని కానీ రాష్ట్ర కమిటీలు ఎలాంటి పిలుపు ఇవ్వకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అందులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం,ఏఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా గన్నెరం నర్సయ్య,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద,నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు.తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడ%శీ% అన్యాయం అన్నారు.400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను,విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని,యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని,400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని,విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని,తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను,రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం,ఏఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అలానే వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి.పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం యువత పై దృష్టి పెట్టి డ్రాక్స్,గంజాయి నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.గత ప్రభుత్వంలో విద్యార్థులకు ఎలా అన్యాయం జరిగిందో ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నుండి విద్యార్థులకు అన్యాయం జరుగుతున్న పరిస్థితి ఉందన్నారు.ప్రజా పరిపాలనలో భాగంగా విద్యార్థులకు న్యాయం చేయాలని హెచ్చరించారు.

# జమ్మికుంట బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం..



**జమ్మికుంట, ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):** భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి జమ్మికుంట ఆధ్వర్యంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్ స్థానిక బస్టాండ్ ఆవరణంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తి తీర్చడం కొరకు భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రయాణికులకు మరియు బాటసారులకు చల్లని మినరల్ వాటర్ అందజేస్తున్నారు. ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ రవీంద్రనాథ్ హాజరై జమ్మికుంట బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రయాణికులకు చల్లని నీటితో పాటు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ వేసవికాలములోనే ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి బస్టాండ్ ఆవరణలో సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషం అనిఅన్నారు.ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు చెప్పిన విధంగా అందరినీ ప్రేమించు అందరిని సేవించు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజసేవలో భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరారు .ఈ వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ప్రతి ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చల్లటి మినరల్ వాటర్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అలాగే వారానికి రెండు రోజులు మజ్జిగ లేదా రాగి జావాను కూడా అందజేయడం జరుగుతుందని, మండు వేసవిలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు గొడుగులు,పాదరక్షలు, టోపీలు వంటి ఎండతాకిడికి ఉపశమనం కలిగించే వాటిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చలివేంద్రంలో సేవలు అందించే ప్రతి సత్య సాయి సేవాదళ్ సభ్యులు నిరంతరం నామస్మరణ చేస్తూ దాహార్తి తీర్చుకోవడం కొరకు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రేమతో మంచి నీటిని ఇవ్వడం వల్ల అది మెడికేటెడ్ వాటర్ గా రూపాంతరం చెంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. అందుకని ఈ చలివేంద్రం ద్వారా చల్లటి మినరల్ వాటర్ ని స్వీకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవీంద్రనాథ్,సత్య సాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, స్టేషన్ మాస్టర్, సత్యసాయి సేవా సంస్థల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు



**కమలాపూర్ ఏప్రిల్ 01(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు )**

ఈరోజు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమలాపూర్ శంబునిపల్లి పంగిడిపల్లి గ్రామాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ప్రణవ్ బాబుతో కలిసి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మూడు కోట్ల పై చిలుకు ప్రజలకు సన్న బియ్యం పొందుతున్న తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి గారికి రుణపడి ఉండాలని తెలుపనైనది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని రమేష్ గౌడ్ గుండపు చరణ్ పటేల్ డాక్టర్ మౌటం కుమారస్వామి పోడేటి బిక్షపతి మాట్లా రమేష్ తడుక శ్రీకాంత్ పుల్లూరి శ్రీనివాసరావు బొల్లం రాజిరెడ్డి చెరుపల్లి రామచంద్రం కెత్తే రవి మాట్ల రవి దూడ శ్రీకాంత్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ ఆకినపల్లి బిక్షపతి నిగ్గుల లింగయ్య అనిల్ రెడ్డి మిల్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం



**ఏప్రిల్01 మన వార్త ప్రతినిధి.**

**-కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి అనంత్ కుమార్..**

కల్వకుర్తి పట్టణంలోని డీలర్ షాపుల దగ్గర ఈరోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదల సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించడమే లక్ష్యంగా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయే పథకం, రాష్ట్రంలో నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం పేదలకు వరం లాంటిదని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగానిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్. పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ కౌన్సిలర్ షానవాస్ ఖాన్. మార్కెట్ డైరెక్టర్ మసూద్. చంద్రకాంత్ రెడ్డి. రేష్మ. శేఖర్. సైదులు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభం



**వీణవంక,ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):**

పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతన సిసి రోడ్డును ఉడుత కుమార్ ప్రారంభించారు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్డును బిజెపి మండల సీనియర్ నాయకులు ఉడుత కుమార్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు ఏ సమస్య వచ్చినా నా సమస్యగా భావించి చొరవ తీసుకొని ముందుకు వెళ్తానని చెప్పారు. పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి కు వెళ్లే రోడ్డు సరిగా లేకపోవడం వలన ప్రజలకు చాలా ఇబ్బంది తలెత్తడంతో ఎంపీ నిధులతో సిసి రోడ్డును పోతిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి కు వెళ్లే దారిలో సిసి రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధారపు రామచందర్, పోతిరెడ్డిపల్లి బిజెపి నాయకులు తిప్పని సమ్మయ్య, దండ హరీష్ రెడ్డి, కొలిశెట్టి మొండయ్య, ఉడుత సదయ్య, చేపూరి మొగిలి, బూత్ అధ్యక్షులు జాన అరవింద్, దాసారపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలోఅపద్బాంధవుడిలా ఆర్యవైశ్యునికి1,16,000 ఆర్థిక సహాయం చేసిన ఉప్పల్ వెంకటేష్



**కల్వకుర్తి.ఏప్రిల్ 1 మన వార్తప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అప్నా బజార్,ఎంఎస్ సొల్యూషన్ సోమవారం రోజు అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన విషయాన్ని పట్టణ ఆర్య వైశ్య సంఘంనాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ కు చెప్పడంతో, వెంటనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు %డ% ఆర్య వైశ్య సంఘం సభ్యులు తో కలిసి మంగళవారం సాయంత్రం ప్రమాదం జరిగిన స్థలాన్నిపరిశీలించారు.పూర్తిగా కాలిపోయిన కంప్యూటర్ లను, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించారు. అనంతరం బాధితులతో మాట్లాడివారిసమస్యలుతెలుసుకున్నారు.వారికి మనోధైర్యం కల్పించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,16,000 ఒక లక్ష పదహారు వేల రూపాయల చెక్కును అందించారు.జిల్లా,రాష్ట్ర నాయకులు,కుల సంఘాలు స్పందించి బాధితులను ఆదుకోవాలిఅనికోరారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు కిరణ్ ప్రసాద్,రవి, పూరీ రమేష్, కల్మిచర్లరమేష్,శ్రీధర్,ముత్యాలు,వాసశేఖర్,మనోహర్,బాలకృష్ణ,లింగం,కృష్ణయ్య,శ్రీను.బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్,మధు,మాజీ సర్పంచ్ జంగయ్య, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీవెంకటయ్య,వాహీద్, సాదిక్, భీమయ్య, మేకల శ్రీనివాసులు, గుత్తి వెంకటయ్య,కాజా, సిద్ధగోని నరేష్ గౌడ్, మాడుగుల వంశీ, మహేష్, రాజు నాయక్, గుండియా నాయక్, హనుమంతు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్



**తలకొండపల్లి.ఏప్రిల్01. మన వార్త ప్రతినిధి.**

**వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్ అజీజ్**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు గడువు పెంపు. ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్. రెషన్ కార్డు ఉన్నవారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదు - డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకుఈ.డబ్ల్యూ.ఎస్.ఈ. బీ.సీ.చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. ఈ విధానం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి పొందనున్నారు.ఈ పథకంలో భాగంగా ఒక్క లబ్ధిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకున్న లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు ఉంటుంది. ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిన తెలంగాణ సర్కార్.ఈ అవకాశం సద్వినియొగంచేసుకోవాల్సిందిగా కొరుచున్నాము.

## సన్న బియ్యం పంపిణీ వల్ల పేదలకు లబ్ధి..



**హుజురాబాద్,ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి):**

దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం హుజురాబాద్ మండల పరిధిలోని కందుగుల గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అదేవిధంగా ఇల్లందకుంట మండలం పరిధిలోని టేకుర్తి, రాచపల్లి, సిరిసేడు గ్రామాలలో సన్నబియ్యం పంపిణీ చేశారు . అనంతరం మీడియతో వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని,గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పిన నాయకులు ఆశ్చర్యపడేలా ఇతర దేశాలకు సైతం సన్న బియ్యాన్ని ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఏదిగిందని అన్నారు.సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్ర ఖజానా మీద 2,300 కోట్ల అదనపు భారం పడుతున్న పేదల అభ్యున్నతి కోసం ఆలోచించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 17,200 రేషన్ షాపులల్లో ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తున్నామని,రానున్న రోజుల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తామని,ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వేదకు ఉగాది బాల పురస్కారం



**శంకరపట్నం: ఎప్రిల్01(మనవార్త ప్రతినిధి నేరేళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన శ్రీ వేద హన్మకొండలోని మాస్టర్ మైండ్స్ హైస్కూల్ లో ఐదవ తరగతి చదువుతుంది.శ్రీ వేద నాట్యంలో అత్యంత ప్రతిభ కనబరచడంతో ఉగాది బాల పురస్కారాన్ని అందుకున్నారు.శ్రీ వేద మహతి ఆర్ట్స్ థియేటర్ అద్వర్యంలో త్యాగరాజ ఘనసభలో శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన యేన్‌రెడ్డి శ్రీనివాస్-సుమలత కుమార్తె శ్రీవేద హైదరాబాదు త్యాగరాజ ఘనసభలో ఉగాది పర్వదినం రోజు కూచిపూడి నృత్యానికి మహతి ఆర్ట్స్ థియేటర్ వారు ఉగాది బాల పురస్కారాన్ని అందజేశారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**-సన్న బియ్యంతో పేదల సంతోషం..**

**-యూత్ కాంగ్రెస్ నాయకుడు పంజాల నరసింహులు గౌడ్..**

**గజ్వేల్ ఏప్రిల్ 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి నా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని యూత్ కాంగ్రెస్ నాయకుడు పంజాల నర్సింలు గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, గతంలో రూ 5 కిలో బియ్యం ఉన్నదాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ. 2 లకు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదీనన్నారు. ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేశవపట్నం ఆరోగ్య ఉపకేంద్రంలో సుఖ ప్రసవం



**శంకరపట్నం:ఎప్రిల్01(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సుఖప్రసవం జరిగినట్లు మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్ తెలిపారు.మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన చిన్నగంట అనుషకు మంగళవారం పురిటి నొప్పులు రావడంతో తన భర్త ఆకయ్య కేశవపట్నం పిహెచ్సికి తీసుకువచ్చారు.పరీక్షించిన పీ హెచ్ సీ వైద్యులు శ్రావణ్ వైద్యబృందంతో కలిసి సాయంత్రం నాలుగు గంటలకు సుఖప్రసవం చేసారు.పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిందని బాబు 3 కిలోల బరువు వున్నాడని తెలిపారు. తల్లి బిడ్డలు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.ఈ డెలివరీ కార్యక్రమంలో ఏం,ఎల్,హెచ్,పీ డాక్టర్ మహేశ్వరీ,హెల్త్ సూపర్వైజర్ సరోజినీ దేవి,ఏఎన్ఎం సరస్వతి,స్టాఫ్ నర్స్ రజిత ఆశ వర్కర్ లావణ్య, ఉన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి



**వాజేడు ఏప్రిల్ 1 మనవార్త**

వాజేడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అరుగుంటపల్లి గ్రామంలో మంగళవారం రోజున మిర్చి తోటలో వ్యవసాయ పనులు చేస్తున్న కూలీలకు,వలస కూలీలకు వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలవడం జరిగింది.ఎండలో పనులు చేస్తున్న కూలీలకు ఓవర్ఎస్ ప్యాకెట్లు,కడుపునొప్పి కి మెట్రో జెల్ మందులు వారికి మందులు అందజేయడం జరిగింది.అలాగే గ్రామంలో గర్భవతి దగ్గరికి వెళ్లి ఆశా కార్యకర్త,అంగనవాడి టీచర్ ఆమెకు ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది.అదే గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో పిల్లలను బరువు చూడడం జరిగింది.వ్యవసాయ కూలీలకు మందులు ఇచ్చిన వారిలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి,అంగన్వాడీ టీచర్ లలిత,ఆశ కార్యకర్త కన్నమ్మ,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే



**-నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్...**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఏప్రిల్ 1( మనవార్త)** దేశంలో ఎక్కడ లేని విధంగా పేదప్రజల రేషన్ కార్డ్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని నాచారం ఆరవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ అన్నారు. నాచారం డివిజన్లోని రేషన్ షాపుల వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పేదప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా 10 సంవత్సరాలు ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం బి అర్ ఎస్ ప్రభుత్వం.కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతీ హామీని నెరవేర్చుతూ పేద ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలలో దుష్ప్రచారం చేస్తున్నారు దీన్ని కాంగ్రెస్ నాయకులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా పాలనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ, రైతుల రుణమాఫీ ఉద్యోగ కల్పన, ఇందిరమ్మ ఇల్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. కాబట్టి రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంది అని తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పథకాలు నాచారంలోని ప్రతి పేదవాడికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ నేతలు జి.కృష్ణ రెడ్డి, వి.ప్రకాశ్ రెడ్డి, హెచ్.ఆర్. మోహన్,సెవ్దల్ వెంకటేష్, వి.మహేశ్ యాదవి, నూతులు రాజు,ఎం.రాజి రెడ్డి, భండారి రఘు, సునీల్ రెడ్డి, గొల్లం నరేశ్, చి.హెచ్.నరేశ్, జి.కె. క్రాంతి, బాలరాజ్, అబ్రహం, దిలీప్,రాజశేఖర్, మొహమ్మద్ అజీమ్,యూసుఫ్ కుమార్, శంకర్ గౌడ్,గడ్డం శ్రీనివాస్, కుమార్, జావేద్, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, పాషా, రమేశ్, రేవంత్ సుజాత, లీలావతి, పూర్ణిమ,భారతమ్మ,జయ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దివ్య చరిత..

**జమ్మికుంట,ఏప్రిల్ 01( మన వార్త ప్రతినిధి సంపత్ ):** భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం తరువాత కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట మండల పరిధిలోని అపర భద్రాదిగా పిలవబడే శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. సాధారణంగా ఏ ఆలయంలోనైనా సీతారామ లక్ష్మణులు హనుమంతుడి సమేతంగా నిలుచున్న స్థితిలో భక్తులకు దర్శనం ఇస్తారు. కానీ ఇల్లందకుంట మండల



కేంద్రంలోని రామాలయంలో రాతిగుట్ట మధ్యలో శేషతల్పం నీడన స్వామి వారు పడుకుని ఉన్నట్లుగా సీతమ్మ పాద సేవ చేసినట్లు లక్ష్మణుడు వింజామర విసురుతున్నట్లుగా కనిపిస్తారు. ఉత్సవ మూర్తులకు పుట్టుమచ్చలు సైతం ఉండటం మరో విశేషం. ఉత్సవ విగ్రహాలను స్వయంగా శ్రీరాముడే కంసాలి రూపంలో వచ్చి చెక్కారని భక్తుల విశ్వాసం. ఇల్లందకుంట క్షేత్రానికి 100 ఏళ్ల చరిత్ర ఉంది. ఇల్లంద అంటే చెట్టు పేరు కుంట అంటే పల్లం అని అర్థం త్రేతా యుగంలో శ్రీరామచంద్రుడు తండ్రి దశరథుడి ఆజ్ఞను పాటించి సీత లక్ష్మణులతో కలిసి శ్రీ రాముడు అరణ్యవాసానికి బయలుదేరారు. రాముడు సీత లక్ష్మణుడు అరణ్యవాసం చేస్తూ ఇళ్ళందకుంట ప్రాంతానికి వచ్చి 13 రోజులు గడిపారు. ఆ సమయంలో దశరథుడి మరణ వార్త శ్రీరాముడు విని ఇక్కడి ఇల్లంద వృక్షానికి సంబంధించిన ఇల్లంద గింజలతో రాముడు తండ్రి సార్థ కర్మలు చేశారని కథనం ఉంది. **క్రమేణ ఇల్లందకుంటగా మార్పు..**అరణ్యవాసం సమయంలో దండకారణ్యమైన ఇల్లంద వృక్ష ఛాయలో రాతి గుహ పై సీతారామచంద్ర స్వాములు వెలియడంతో గ్రామానికి క్రమేణ ఇల్లందకుంట పేరొచ్చిందని భక్తులు చెబుతుంటారు. అరణ్యవాసంలో భాగంగా చుట్టుపక్కల గ్రామాలకు శ్రీరాముల పల్లె, లక్ష్మాజిపల్లి సీతంపేట, లక్ష్మన్నపేట, రామన్న పల్లె, సిరిసేడు అనే పేర్లు వచ్చాయని పెద్దలు చెబుతుంటారు. **బ్రహ్మోత్సవాలు..**ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి దేవాలయంలో 13 రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. కళ్యాణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడతాయి. మొదటి రోజు స్వామివారి ఉ



త్సవమూర్తులను గ్రామ దేవాలయం లోని ప్రధాన దేవాలయానికి ప్రవేశం జరుగుతుంది. రెండవ రోజు నుండి 13 వ రోజు వరకు రక్షాబంధన్, పుణ్యా వచనం అంకురార్పణ ధ్వజారోహణం సీతారాముల కళ్యాణ మహోత్సవం శేషవాహన సేవా,పట్టాభిషేకం గరుడ వాహన సేవ,బండ్లు తిరుగుట, సూర్య రథోత్సవం చంద్ర రథోత్సవం ఊరేగింపు కలిశాభిషేకం నాగవల్లి ఏకాంత సేవ తో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. **కళ్యాణ మహోత్సవం..**సీతారాముల కళ్యాణ మహోత్సవానికి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. కళ్యాణాన్ని తిలకించడానికి 50 వేలకు పైగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. కళ్యాణం అనంతరం భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. స్వామి వారిని దర్శించిన భక్తులు కోరికలు తీరగానే ఇల్లంద వృక్షానికి ముడుపులు కడతారు. ఈ దేవాలయంలో ఏటా వందల సంఖ్యలో వివాహాలు జరుగుతాయి. **ఈ నెల 04 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు..**శ్రీ విశ్వావసు నామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి తేది 04 శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ స్వామివారు బాహ్యమందిర ప్రవేశం. చైత్ర శుద్ధ అష్టమి 05 శనివారం రాత్రి 7 గంటలకు విశ్వక్సేనారధన, రక్షాబంధనం, అంకురార్పన, అగ్నిప్రతిష్ఠ. తేదీ 06 చైత్ర శుద్ధ నవమి ఆదివారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం, ఉదయం 11 గంటలకు ఎదుర్కోలు, మధ్యాహ్నం 12 గంటలకు **శ్రీ సీతారాముల కళ్యాణం...**తేదీ:07 చైత్ర శుద్ధ దశమి సోమవారం ఉదయం 11 గంటలకు పట్టాభిషేకం, స్వర్ణపుష్పార్చన, సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8 గంటలకు శేషవాహన సేవ. చైత్ర శుద్ధ ఏకాదశి తేది 08 మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8.30 గంటలకు గరుడసేవ, భక్తుల మొక్కుబడుల సేవలు ప్రారంభం. చైత్ర శుద్ధ ద్వాదశి తేది 09 బుధవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8.30 గంటలకు హన్మంతసేవ. చైత్ర శుద్ధ త్రయోదశి తేది 10 గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8 గంటలకు గజవాహన సేవ, రాత్రి 9 గంటలకు సదస్యము. చైత్ర శుద్ధ చతుర్దశి తేది11 శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం ముగింపు, రాత్రి 9 గంటలకు అశ్వవాహనం(దోపోత్సవం)చైత్ర శుద్ధ పౌర్ణిమ తేది 12 శనివారం "బండ్లు తిరుగుట" సూర్యరథోత్సవం (చిన్నరథం). చైత్ర శుద్ధ పాడ్యమి తేది 13 ఆదివారం రాత్రి 9 గంటల నుండి సోమవారం మధ్యాన్నాం 3గంటల వరకు చంద్రరథోత్సవం (పెద్దరథం). చైత్ర శుద్ధ పాడ్యమి తేది 14 సోమవారం సాయంత్రం 6 గంటలకు పూర్ణాహుతి. చైత్ర శుద్ధ విదియ తేది 15 మంగళవారం ఉదయం 11 గంటలకు నవకలశ స్నపన "చక్రతీర్థము" శంఖాధార చక్రాధార సహస్రధార చేయించి ఇచ్చిన దాతల పేర్లతో తిరుమంజనం రాత్రి 9 గంటలకు శ్రీపుష్పయాగము(నాఖబలి). చైత్ర శుద్ధ తదియ తేది 16 బుధవారం రాత్రి 9 గంటలకు సప్తవర్ణాలు ఏకాంత సేవ తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వహాధికారి కే. సుధాకర్ కోరారు.

# పేదలకు సన్న బియ్యం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 01 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా సన్న బియ్యం కార్యక్రమన్నీ మొదలు పెట్టగా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి ఆదేశానుసారం మంగళవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో,మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ షాప్ లో సన్న బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమం అని అన్నారు. పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని,గతంలో వరివేస్తే ఉరి అని చెప్పిన నాయకులు ఆశ్చర్యపడాలా ఇతర దేశాలకు సైతం సన్నబియ్యాన్ని ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్ర ఖజానా మీద 2,300 కోట్ల అదనపు భారం పడుతున్న పేదల అభ్యున్నతి కోసం ఆలోచించామని కాంగ్రెస్ ప్రభుత్వం మానవత దృక్పథంతో పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,ఇల్లంతకుంట మండల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ,ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు తాట్ల వీరేశం,సురేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిట్టి ఆనంద రెడ్డి,అంతగిరి బాల పోచయ్య,టౌన్ అధ్యక్షుడు మామిడి నరేష్,సీనియర్ నాయకులు కాసుపాక శంకర్,మాజీ ఎంపీటీసీ అనంతారం పుష్పలత-నాగయ్య,పోత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు నరసయ్య అన్ని గ్రామాల రేషన్ డీలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిస్సింగ్ కేసును చేందించిన పోలీసులు...



**జమ్మికుంట, ఏప్రిల్ 1(మనవార్త)** జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి మాట్లాడుతూ మార్చి 23న బిట్ల భవ్య శ్రీ,తండ్రి రాజయ్య మోతుకులగూడెం గ్రామానికి చెందిన అమ్మాయి ఇంట్లో నుండి వెళ్లిపోగా ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు అయిందని తెలిపారు. ఈ కేసు చేదనలో భాగంగా ఆ అమ్మాయి ఉపయోగించిన ఫోన్ నంబర్స్ ని ఉపయోగించి సిడిఆర్ ని పెట్టి కొన్ని అనుమానితమైన ఫోన్ నెంబర్లను తీసుకొని ఇన్వెస్టిగేషన్ చేయగా అందులో ఒక నెంబర్ నుండి అమ్మాయి జలపతి శ్రీకాంత్ తండ్రి కనకయ్య గ్రామం నగులూరు అనే అతడిని పెళ్లి చేసుకొని కరీంనగర్లోని రూరల్ పోలీస్ స్టేషన్లో ఉన్నదని తెలుసుకొని జమ్మికుంట పోలీస్ సిబ్బంది అమ్మాయి యొక్క ఇంటి సభ్యులతో అక్కడికి వెళ్లి అమ్మాయిని వారి యొక్క కుటుంబ సభ్యులకు అప్పగించడం అయినది అని తెలిపారు. ఈ ఇన్వెస్టిగేషన్ లో చాకచక్యంగా పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, హెూంగార్డ్ మహమ్మద్ యాకూబ్ లను అభినందించారు.

# పేదల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట



**-టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య...**

**హసన్ పర్తి ఏప్రిల్01(మనవార్త ప్రతినిధి):**పేద ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో రాజభద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్,జోరక పూల, కొయ్యడ సునీల్, దేవరాజు,సౌరం సాంబయ్య సుధాకర్, చరణ్, తాళ్లపెల్లి గోపాల్,నాగరాజు,మహేందర్,రాజబాబు, విజయ్ కుమార్, సుజిత్ బాబు, రాజయ్య,రేషన్ డీలర్ సదయ్య, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం :ఎమ్మెల్యేనాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 01(మనవార్త ప్రతినిధి):**ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున హన్మకొండ 5 వ డివిజన్ రెడ్డి కాలని 57 వ డివిజన్ గోకుల్ నగర్ లో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం వంపిణీ చేయం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెదలందరూ తినే విధంగా సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణిని లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ రోజు మనం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని. సీఎం రేవంత్ రెడ్డి .కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ పరభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, కాజీపేట తహసిల్దారు భావ్సింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ ,బంక సంపత్ యాదవ్, అనిత తదితరులు పాల్గొన్నారు.